క్లుప్తంగా

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం భూమి పూజ చేశారు. సీసీ డ్రెయినేజీ, సీసీ రోడు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ నీతూకిరణ్, సుక్క మధు, సుమిత్ర, బంటు వైష్ణవి, బట్టు రాఘవేందర్, చందుపట్ల వనిత, శ్రీనివాస్, మమత, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

టోల్‌ప్లాజా పరిశీలన

ఇందల్వాయి: ఇందల్వాయి టోల్‌ప్లాజాను గురువారం వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి నేతృత్వంలో ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు పరిశీలించారు. టోల్‌ప్లాజా వద్ద నిబంధనల ప్రకారం ఉండాల్సిన ట్రామా సెంటర్ లేక పోవడంపై విచారం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌తో కలిసి 'రహదారి భద్రత-వినియోగదారుల చైతన్యం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్, వీయస్ వర్మ, రాజుల రామనాథం, మహదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, పొడపెల్లి అనిల్ పాల్గొన్నారు.

ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలి



సుభాష్‌నగర్: రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను వెంటనే కన్వర్షన్ చేయాలని టీపీఏ జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్‌చేశారు. జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని పవర్ హౌస్ ఎదుట ఆర్టిజన్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆర్టిజన్లను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో బట్టు గంగాధర్, రవి కిరణ్, మురళీ, థామస్‌సింగ్ పాల్గొన్నారు.

బాలికల కళాశాల పరిశీలన

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా గురువారం ఉదయం పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల విషయమై ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ ఎమ్మెల్యేకు విన్నవించారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు వినతి

నిజామాబాద్‌అర్బన్: సెయింట్ జెవియర్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు గురువారం విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సెయింట్ జెవియర్స్ స్కూల్ ప్రాథమిక వసతులు లేకుండా పాఠశాల నడిపిస్తున్నారని జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ పేర్కొన్నారు. నాయకులు రెహాన్, మనోహర్, ధోనీ తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలు బడిలో చేరిక

నిజామాబాద్ రూరల్: మండలంలోని గూపన్‌పల్లిలో చెత్త ఏరుకుంటున్న ఓ బాలుడిని ఎంఈవో సేవ్యల గూపన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఆయన వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సుభాష్ చంద్రబోస్ జయంతి

సాక్షి నెట్‌వర్క్: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతిని నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో బీజేపీ, శివాజీ సేన నాయకులు, గ్రామస్తులు, యూత్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంకు లక్ష ఉత్తరాలు

నిజామాబాద్‌అర్బన్: రిపబ్లిక్ డే వేడుకల్లో అంబేడ్కర్ చిత్రపటం పెట్టాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థులు చదివే ప్రార్థనా స్థానంలో రాజ్యాంగ పీఠికను చదివించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ సీఎంకు లక్ష లేఖలు రాస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రేమ్‌కుమార్, మురళి, ప్రశాంత్, సుభాష్, మైపాల్, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నిజామాబాద్‌అర్బన్: స్పౌజ్ బదిలీలకు అనుమతి ఇవ్వడంతో పాటు త్వరగా బదిలీలు చేపట్టినందుకు గురువారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట స్పౌజ్ బదిలీలు పొందిన టీచర్లు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు

- వార్డు, గ్రామసభల్లో అధికారులు
- జాబితాల్లో పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి



39వ డివిజన్‌లో..



45వ డివిజన్ శ్రీనగర్‌కాలనీలో మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్

నిజామాబాద్ సిటీ/ మోపాల్/ నిజామాబాద్ రూరల్/ డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి/ సిరికొండ: అర్హులకే సంక్షేమ పథకాలు అందుతాయని పలువురు అధికారులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల కోసం నిర్వహిస్తున్న వార్డు, గ్రామసభలు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం కొనసాగాయి. నగరంలోని 8, 13, 14, 18, 19, 24, 25, 32, 35, 36, 43, 44, 46, 51, 52, 54 డివిజన్లలో జరిగిన వార్డు సభలను క్షేత్రస్థాయిలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ పరిశీలించారు. 43వ డివిజన్‌లో శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన సభను కమిషనర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేర్లను మున్సిపల్ అధికారి చిదుర రమేశ్ చదివి వినిపించారు. లబ్ధిదారులతో కమిషనర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జాబితాలో పేర్లు రానివారు నిరాశపడవద్దని సూచించారు. శుక్రవారం నగరంలోని 1, 2, 3, 4, 5, 9, 15, 28, 30, 40, 58, 59 డివిజన్‌లలో వార్డు సభల కోసం అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు.నగరంలో 12, 34 డివిజన్‌లలో జరిగిన వార్డు సభను కేశ వేణు పరిశీలించారు. 13వ డివిజన్‌లోని సారంగపూర్‌లో వార్డు సభలో లబ్ధిదారుల పేర్లు అధికారులు చదవలేదని పలువురు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. 39వ డివిజన్‌లో మున్సిపల్ టౌన్ ప్రాజెక్టు అ ఈటకారి చిదుర రమేశ్ వార్డు సభను నిర్వహించారు. మోపాల్ మండలం కంజర్, పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జాబితాల్లో అర్హుల పేర్లు రాకపోవడంతో గ్రామస్తులు అధికారులను నిలదీశారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని జాలాల్‌పూర్, ధర్మారం, ధర్మారం తండా, గాంధీనగర్, లింగి తండా, ముత్తకుంట గ్రామాల్లో గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయని ఎంపీడీవో రామ్‌నారాయణ తెలిపారు.

డిచ్‌పల్లి మండలంలో కొనసాగిన గ్రామ సభలు రసాభాసగా జరిగాయి. ఘన్‌పూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జాబితా చదువుతుండగా ఒక్కసారిగా మహిళలు వేదిక పైకి దూసుకొచ్చారు. జాబితాలో తమ పేర్లు ఎందుకు రాలేదని మండల ప్రత్యేకాధికారి యోహాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను చుట్టుముట్టి వారితో వాగ్వాదానికి దిగారు. సమాచారం అందుకున్న డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సై-2 సత్యం, ఏఎస్సై హమీద్ అక్కడికి చేరుకుని పరిస్థితిని సముదాయించేందుకు యత్నించారు. బర్దిపూర్‌లో సైతం జాబితాల్లో పేర్లు రాని వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జక్రాన్‌పల్లి మండలంలోని మునిపల్లి, బ్రాహ్మణపల్లి, తొర్లికొండ, మనోహరాబాద్ గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు.

సిరికొండ మండలంలోని రావుట్ల, పెద్దవాల్గోట్, సర్పల్లి తండా, పందిమడుగు, దుప్య తండా, కొండాపూర్, గడ్కోల్ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. సభల్లో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మునిపల్లిలో మాట్లాడుతున్న ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయిరెడ్డి



గాంధీనగర్‌లో మాట్లాడుతున్న అధికారులు



మోపాల్: కంజర్‌లో..



సిరికొండ మండలం రావుట్లలో..



34వ డివిజన్‌లో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కేశవేణు

రిలే దీక్షల కరపత్రాలు విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

నిజామాబాద్‌నాగారం: భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలకు సంబంధించిన కరపత్రాలను గురువారం నగరంలో ప్రెస్‌క్లబ్‌లో విడుదల చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) కమిటీ జిల్లా అధ్యక్షుడు బండారి కల్లెడి గంగాధర్, పట్టణ అధ్యక్షుడు బాబురావుషిండే ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లెడి గంగాధర్ మాట్లాడుతూ.. హక్కులు,సంక్షేమ పథకాలను సాధించుకునేందుకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న రిలే దీక్షల్లో 14 రంగాల పరిధిలోని కార్మికులు పాల్గొనాలన్నారు. సంవత్సరం అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఎలాంటి పథకాలు అమలు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం కూడా ఎన్నో హామీలు ఇచ్చి చివరకు అమలు పరచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ కార్మికులకు హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఏవీ అమలు కాలేదన్నారు. 31న హైదరాబాద్‌లో కార్మిక శాఖ కమిషన్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

స్కిన్ స్పెషలిస్ట్ విద్యాసాగర్ మృతి

- మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత



నిజామాబాద్‌నాగారం: సీనియర్ చర్మవ్యాధుల వైద్య నిపుణులు విద్యాసాగర్ గురువారం మృతి చెందారు. ఏళ్లపాటు జిల్లా ప్రజలకు వైద్య సేవలందించిన ఆయన 100కు పైగాసార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అప్పటి గవర్నర్ నరసింహన్ నుంచి ప్రశంసలు పొందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విద్యసాగర్ కన్నుమూశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆఫీసర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ విద్యాసాగర్ మృతదేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అజ్జ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విక్రమ్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారు ఏలేటి రవీంద్రరెడ్డి, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జలగం తిరుపతిరావు, ప్రభుత్వ ఆస్పత్రి పర్యవేక్షకులు శ్రీనివాస్, రేచల్, సీనియర్ వైద్యులు సాంబశివరావు, కొలయ్య, రాంచందర్, ఎల్ఎన్ స్వామి, సత్యనారాయణ అనుమల్ల, సుభాష్, బేజు రెడ్డి, నందకుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రావు, ఆఫీసర్స్ క్లబ్ స్వామిదాస్, నాగనాథ్, క్లబ్ మేనేజర్ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది సదానంద్‌రెడ్డి మృతికి సంతాపం

ఖలీల్‌వాడి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది పొద్దుటూరు సదానంద్ రెడ్డి గురువారం మృతి చెందారు. ఆయన మృతికి సంతాప సూచకంగా నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సమావేశం నిర్వహించారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, మంథని రాజేందర్ రెడ్డి, రాజు, దొన్పల్ సురేశ్, దీపక్, కిరణ్ కుమార్ గౌడ్, తుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

విలీన సభను విజయవంతం చేయాలి



నిజామాబాద్‌అర్బన్: ఖమ్మంలో ఈ నెల 28న నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ విలీన సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్ కోరారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ప్రిన్స్, దేవిక, నిఖిల్, మనోజ్, సాయి కిరణ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో అగ్నిప్రమాదం



నిజామాబాద్ రూరల్: నగరంలోని బ్రహ్మపురి బడా రాంమందిర్ గోశాల ఆవరణలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఆలయం పక్కనే ఆవుల కోసం నిల్వ ఉంచిన గడ్డికి గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. క్షణాల్లోనే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. కాలనీవాసులు, స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. పక్కనే ఉన్న ఆవులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



నిజామాబాద్ సిటీ: నగరంలోని 13వ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు నుడా చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు కేశ వేణు గురువారం భూమిపూజ చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు కేటాయించారు. నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ రక్షణకు ఉద్యమిద్దాం



నిజామాబాద్‌నాగారం: భారత రాజ్యాంగ పరిరక్షణకై మాలలందరూ ఐక్యంగా ఉండి ఉద్యమిద్దామని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి కుమార్ అన్నారు. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణ సభను నగరంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో నిర్వహించారు. గురువారం నగరంలోని బోర్గాం పి నుండి న్యూ అంబేద్కర్ భవన్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

ఒలింపిక్స్‌లో మెడల్స్ లక్ష్యంగా ఖేలో ఇండియా



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్‌నాగారం: ఒలింపిక్స్‌లో మెడల్స్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఖేలో ఇండియా క్రీడలు నిర్వహిస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని ఉమెన్స్ కళాశాల మైదానంలో డాక్టర్ కవితారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అండర్ – 15 బాలికల అస్మిత ఖేలో ఇండియా క్రీడా పోటీలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసి ప్రోత్సహిస్తోందన్నారు. నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. ఫుట్‌బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్టేడియాలను పునరుద్ధరిస్తూ, క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్నారన్నారు. అనంతరం జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నమెంట్లో బంగారు పతకం సాధించిన నవ్య భారతి గ్లోబల్ పాఠశాల క్రీడాకారిణి అంజలితో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు అజ్మత్, చైర్మన్ సంతోష్ కుమార్‌ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో రాజేందర్‌రెడ్డి, పాల్గుణ, బొబ్బిలి నర్సయ్య, భారతి, మహేందర్, బ్రిజేశ్ కుమార్, ఫారుక్ అలీ, జావిద్, నాగరాజు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అనసూయ సేవలు మరువలేం



మాట్లాడుతున్న వనమాల కృష్ణ

నిజామాబాద్ సిటీ: సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకురాలు అనసూయ తన జీవితాంతం పార్టీ కోసం, పేదల కోసం పనిచేశారని పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. అనసూయ పార్టీకి అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. పార్టీ కార్యకర్తగా నిబద్ధతో, నిజాయితీతో పనిచేశారన్నారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో అనసూయ పార్టీకి అందించిన సేవలను మర్చిపోలేమన్నారు. తన ముగ్గురు పిల్లలకు కులాంతర వివాహాలు చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. మరణానంతరం తన శరీరాన్ని మెడికల్ విద్యార్థులకు దానమిచ్చిన ఉదారవాది అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ముప్కు సుధాకర్,రమేశ్‌బాబు, కంజర భూమయ్య, సుధాకర్, ఆకుల పాపయ్య, నరేందర్, భాస్కర్, రామ్మోహన్‌రావు, రవీందర్, సాయన్న, సురేశ్, కిషన్, మురళి, కే.గణేశ్, వీ గోదావరి, సుధారాణి, కే సంధ్యారాణి, భాస్కరస్వామి, నారాయణ, సాయిబాబా, మోహన్, గంగారాం పాల్గొన్నారు.

తగిన జాగ్రత్తలు చేపట్టాలి



సిరికొండ: గ్రామాల్లో డెంగీ, మలేరియా కేసులు పెరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని కేంద్ర ఆరోగ్య బృందానికి చెందిన ఎంట్రామాలజిస్ట్ శ్రీనివాస్ ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మైలారం గ్రామంలో పరిసరాలను, స్థలాలను పరిశీలించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సిబ్బందికి సూచించారు. మెడికల్ ఆఫీసర్ అరవింద్, టెక్నికల్ అసిస్టెంట్ హరిదత్తు, సూపర్‌వైజర్ మండోదరి, రాజేందర్, రమేశ్ ఉన్నారు.

అంబేడ్కర్‌ను 'భారతరత్న'తో గౌరవించిన బీజేపీ

సుభాష్‌నగర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను భారతరత్న పురస్కారం అందజేసిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ 75వ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని 9వ డివిజన్ సంతోష్‌నగర్ ఎస్సీ కాలనీలో ఖిల్లా రామ్‌మందిర్ మండల అధ్యక్షుడు కోడూరు నాగరాజు అధ్యక్షతన భారత రాజ్యాంగ సంవిధాన్ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు, కార్పొరేటర్లు బీఆర్ శివప్రసాద్, బుస్సాపూర్ శంకర్, అంబదాస్ రావు, సాధు సాయివర్ధన్, వెల్డింగ్ నారాయణ, పుట్ట వీరేందర్, మండల పదాధికారులు, డివిజన్ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

గడ్కోల్‌లో..

సిరికొండ: మండలంలోని గడ్కోల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో 75వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవ్‌రెడ్డి, నక్క రాజేశ్వర్, రాజేశ్వర్‌రెడ్డి, రామస్వామి, శంకర్, రుమాండ్ల శ్రీనివాస్, గోవింద్, పెద్దకొండయ్య, భాస్కర్, అశోక్, రాజేంధర్, గంగారెడ్డి, లింబాద్రి, గంగామురళి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటిన రైల్వే పోలీసులు



ఖలీల్‌వాడి: నిజామాబాద్ నుంచి తిరుపతికి వెళ్తున్న రైలులో ఓ వ్యక్తి బ్యాగును మరిచిపోవడంతో దానిని గుర్తించిన రైల్వే పోలీసులు తిరిగి బాధితునికి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో రైల్వే పోలీసులు చెక్ చేస్తుండగా ఓ బ్యాగ్ లభించిందని అందులో రూ.16 వేల నగదు, 3 గ్రాముల బంగారం ఉందని గుర్తించి అందులో ఉన్న వివరాల ప్రకారం బాధితునికి అందించినట్లు ఎస్సై తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,000	వెండి(కిలో)	95,700
22 క్యారెట్స్	75,665	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	గాజరుగడ్డ	40	60
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	40	80	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	20	40	కరివేపాకు	60	100
మెంతికూర	20	40	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00. 1.30. 4.30. 7.20. 10.00

స్క్రీన్-2 ఐ డెంటిటీ(తెలుగు)-10.40
డాకు మహారాజ(తెలుగు)-4.30.10.20
గేమ్ ఛేంజర్(తెలుగు)-7.20

స్క్రీన్-3 స్కైయ్ ఫోర్స్(హిందీ)- 11.00. 1.35. 7.30. 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.00. 1.00.4.00. 7.00. 10.00

స్క్రీన్-2 స్కైయ్ ఫోర్స్(హిందీ)-10.50. 1.35. 7.25. 10.10
డాకు మహారాజు (తెలుగు)- 4.20

స్క్రీన్-3 తొలిమనసు(తెలుగు)-11.05
గాంధీ తాత చెట్టు(తెలుగు)-2.10 8.00
గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.40
హత్య(తెలుగు)-10.30

స్క్రీన్ -4 డియర్ కృష్ణ(తెలుగు)-11.00
ఐ డెంటిటీ(తెలుగు)-1.45
హాంగ్‌కాంగ్ వారియర్స్(తెలుగు)-5.00
డాకు మహారాజు(తెలుగు)-7.20

లలితామహల్ గేమ్ ఛేంజర్(తెలుగు)

దేవి డాకు మహారాజు(తెలుగు)

నటరాజ్ స్కైయ్ ఫోర్స్(హిందీ)

విజయ్ సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

సంక్షిప్తం

పర్యావరణపై అవగాహన

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని గుండారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో సీజీఆర్ ప్రతినిధులు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సంస్థ ప్రతినిధులు అనుదీప్, జ్ఞానేశ్వర్, హెచ్‌ఎం బి అమర్‌నాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ సంక్షేమ హాస్టల్‌లో గురువారం లయన్స్ సహారా ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నరసింహరావు, ఉదయసూర్యభగవాన్, ధనుంజయరెడ్డి, రాములు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

నిజామాబాద్ అర్బన్: నగరంలోని ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులకు బిన్ జియాద్ అల్ ముస్లిమ్ ఇన్ మిలాద్ ఉన్ నబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమానికి మలక్ పేట ఎంఐఎం ఎమ్మెల్యే హైమద్ అబ్దుల్ హాజరై మాట్లాడారు. పేద విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు కార్యక్రమంలో ఫయాజుద్దీన్, షకీల్ హైమద్, ఇద్రిస్ ఖాన్, మునావర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నిజామాబాద్ అర్బన్: నగరంలో పలువురి బాధిత కుటుంబాలను అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా గురువారం పరామర్శించారు. 25వ డివిజన్ కార్పొరేటర్ ధర్మపురి తల్లి, పార్టీ నాయకుడు బాలకిషన్ అన్న బాలరాజ్ ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

మెదక్ జిల్లా గ్రంథాలయం సందర్శన

నిజామాబాద్‌అర్బన్: జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి గురువారం మెదక్ జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినితో కలిసి పాల్గొన్నారు. అనంతరం అంతరెడ్డి రాజారెడ్డిని గ్రంథాలయ సంస్థ సభ్యులు, సిబ్బంది సన్మానించారు.

యోగితారాణాను కలిసిన నాయకులు

నిజామాబాద్‌నాగారం/ నిజామాబాద్ సిటీ/ తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితారాణా జిల్లాకు వచ్చిన సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఏడీఈ తోట రాజశేఖర్ గురువారం కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాపూజీ వచనాల ఆస్తులను కాపాడాలని, అవినీతి అక్రమాలను అరికట్టాలని వనచాలయ పరిరక్షణ సమితి సభ్యుడు కోనేరు సాయికుమార్ యోగితారాణాను జిల్లా కేంద్రంలో కలిసి కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాలగా ఉన్నతీకరించాలని, తెలంగాణ యూనివర్సిటీ భూములను రక్షించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేశ్ కోరారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన యోగితా రాణను కలిసి వినతి పత్రం అందజేశారు.